**విలేఖరులు కావలెను**

కలం సైనికుడు తెలుగు దినపత్రికలో పనిచేయుటకు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అన్ని మండలాల్లో విలేఖరులు కావలెను

ఆశక్తి కలిగిన వారు సంప్రదించగలరు

ఫోను నెంబరు. 9030068881



RNI : APTEL /2023/89204

# కలం సైనికుడు

మా అక్షరం మీ ఆయుధం | జాతీయ తెలుగు దినపత్రిక

Kalam Sainikudu



APEX DIAGNOSTICS

Advanced Precision & Evidence Based Excellence

Aseervadam.N

Manager

Admin & Marketing

99 63 66 55 71

apexdiagnostics001@gmail.com

16-1-232, Dr. P.L.Rao Street, Pogathota, Nellore - 524001



| సంపుటి : 3 | సంచిక : 295 | తేది : 3-11-2026 | నెల్లూరు | పేజీలు : 8 | వెల : 5/- | ఎడిటర్ &పబ్లిషర్ : గడ్డం హానోక్ |
|---|---|---|---|---|---|---|
| VOLUME : 3 | ISSUE : 295 | DATE : 3-11-2026 | NELLORE | PAGE : 8 | RATE :5/- | EDITOR & PUBLISHER: GADDAM HANOCH |


## మురసు ఎఫెక్ట్..

# ఏపీ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు



నెల్లూరు నగరంలో కురిసిన వాన



కాకినాడలో..

- తీవ్ర తుపానుగా బలపడిన 'మురసు'..
- గంటకు 25 కి.మీ వేగంతో తీరం వైపు
- శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో వర్షాలు
- కృష్ణపట్నం పోర్టులో మూడో ప్రమాద హెచ్చరిక
- నెల్లూరు జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు: కలెక్టర్
- విశాఖ, విజయవాడ నుంచి పలు విమాన సర్వీసులు రద్దు
- టోల్ ఫ్రీ నంబర్ 1912ను కూడా అందుబాటులో

**నెల్లూరు, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, (కలంసైనికుడు),నవంబర్ 2:** 'మురసు' తుపాను ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుతో పాటు పలు జిల్లాలపై తుపాను ప్రభావం ఇప్పటి నుంచే కనిపిస్తోంది. ఆదివారం రాత్రి నుంచి శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణపట్నం పోర్టులో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. నేడు నెల్లూరు జిల్లాలోని విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు.

**తీవ్ర తుపానుగా బలపడిన 'మురసు'..**

**గంటకు 25 కి.మీ వేగంతో తీరం వైపు**

తుపాను ప్రభావంతో కృష్ణా, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. కాకినాడ, పరిసర ప్రాంతాల్లో ఆదివారం రాత్రి నుంచే వర్షం పడుతోంది. దీంతో నగర వీధులు జలమయమయ్యాయి. తునిలో సోమవారం తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తోంది. కృష్ణా జిల్లాలో చిరు జల్లులు పడుతున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం, అంబాజీపేట ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట, జి.సిగడాం, సారవకోట, జలుమూరు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తుపాను నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని మంత్రి అచ్చెన్నాయుడు అప్రమత్తం చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్, తాగునీరు, వైద్యసేవలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, విజయనగరం జిల్లా చీపురుపల్లి, వేపాడ మండలాల్లో వర్షం కురిసింది. అర్ణబ్ తుపానుతో ఇప్పటికే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిన నేపథ్యంలో మరో తుపాను రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లాలో వరితో పాటు మినుము, వేరుశనగ, పత్తి, చెరకు, మిగతా 2లో ▸▸



## 'మురసు'ను ఎదుర్కొనేందుకు

# సర్వ సన్నద్ధంగా ఉండాలి

### అధికారులకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

**అమరావతి,(కలం సైనికుడు),నవంబర్ 2:** కోస్తాంధ్ర తీరానికి అతి సమీపంలో ఉన్న మురసు తుఫాన్ (ప్రభావం, ముందస్తు సన్నద్ధతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నమీక్ష నిర్వహించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ నుంచి అధికా రులు, జిల్లాల కలెక్టర్లతో క్షేత్రస్థాయిలో చేపట్టిన ఏర్పాట్లపై సమీక్షించారు. తుఫాన్ (ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కోవేందుకు యం త్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. దక్షిణ కోస్తాంధ్రలోని దిగువ ప్రాంతాలు, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరిం చారు. నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టుల పరిధిలో వర్షాలు కురిసే అవకా శం ఉండటంతో నీటి ప్రవాహాలు పెరగ వచ్చని తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టుల పరిధిలోకి సుమారు 13 నుంచి 15 టీఎంసీల వరకు నీరు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఇటీవల అర్ణబ్ తుఫాన్ కారణంగా జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రంలోని చాలా ప్రాంతాలు సాధారణ స్థితికి చేరుకున్నా యని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అయితే మురసు తుఫాన్ (ప్రభావాన్ని కూడా సమర్థంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అర్ణబ్ తుఫాన్‌తో పోలిస్తే మురసు (ప్రభావం తక్కువగా ఉండే అవకాశం ఉం దని అధికారులు వివరించారు. అయినా కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అర్ణబ్ తుఫాన్ సమయంలో శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటి ల్లిందని అధికారులు తెలిపారు. (ప్రభావిత ప్రాంతాలకు మిగతా 2లో ▸▸

## 'రాప్తాడు బాలిక ఆరోగ్యం మెరుగుపడుతోంది'

### ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్

**రాప్తాడు దాడి ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.**



**అనంతపురం(కలం సైనికుడు), నవంబర్ 2:** రాప్తాడు ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక ఆరోగ్య పరిస్థితిపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. బాలిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని, ఈ వార్త తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నా రు. విద్యార్థిని త్వరగా కోలుకోవాలని ప్రార్థి స్తున్న ప్రతి ఒక్కరికీ ఎంతో ఊరటనిచ్చే శుభవార్త అని చెప్పుకొచ్చారు. బాలిక త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

**లోకేశ్ పోస్ట్..**

'ఈ రోజు ఉదయాన్నే బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు.. ఎంతో సంతోషాన్ని కలిగించే వార్త చెప్పారు. అందించారు. రాప్తాడులో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోంది. వైద్యుల సూచనలను అర్థం చేసుకుని స్పందిస్తోంది. బాలిక ఆరోగ్యం మెరుగుపడుతోందన్న వార్త నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఇది నాకే కాదు, ఆ విద్యార్థిని త్వరగా కోలుకో వాలని ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికీ ఎంతో ఊరటనిచ్చే శుభవార్త. మిగతా 2లో ▸▸

## రాప్తాడు నిందితుడిపై

# కాల్పుల ఘటన..

### హైకోర్టుకు న్యాయవాదులు..

**రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిపై దాడి చేసిన హేమంత్‌పై పోలీసులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చేరింది. కాల్పుల ఘటనపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలంటూ పలువురు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించారు.**

**అనంతపురం(కలం సైనికుడు),నవంబర్ 2:** రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిపై దాడి చేసిన హేమంత్‌పై పోలీసులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చేరింది. కాల్పుల ఘటనపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలంటూ పలువురు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఇవాళ (సోమవారం) ఉదయం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. అయితే, పిటిషన్‌ను స్వీకరించిన ధర్మాసనం.. మంగళవారం విచారణ చేపడతామని పేర్కొంది.ఈ సందర్భంగా న్యాయవాదులు పిటిషన్‌లో కీలక విషయాలను ప్రస్తావిం చారు. ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజ్, సీసీటీవీ రికార్డులు, వైద్య నివేది కలను భద్రపరచాలని కోరారు. ఫొరెన్సిక్ నివేదిక కూడా వచ్చేలా చూడాలని విన్నవించారు. మిగతా 2లో ▸▸





# రాప్తాడు బాలికకు వైఎస్ జగన్ పరామర్శ

**అనంతపురం(కలం సైనికుడు),నవంబర్ 2:** అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిపై జరిగిన భయంకరమైన రంపం దాడి ఘటనపై వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న సదరు పదో తరగతి బాలికను ఆయన సోమవారం స్వయంగా పరామర్శిం చారు. ఆస్పత్రి వైద్యులతో సమీక్షించి బాలిక ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవల వివరాలను తెలుసుకున్న ఆయన, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన గంజాయి, మద్యం సంస్కృతే ఈ ఉన్మాద దాడికి ప్రధాన కారణమని, పాలనపై పట్టు సాధించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా జగన్ ధ్వజమెత్తారు.



**బడిలోనూ రక్షణ లేని పరిస్థితి.. ప్రభుత్వం తలదించుకోవాలి**

పాఠశాల ఆవరణలోకి ఒక అపరిచిత వ్యక్తి రంపంతో వచ్చి విచక్షణారహితంగా దాడి చేస్తుంటే అడ్డుకునే నాథుడే కరువయ్యారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. (ప్రతి గ్రామంలో, (ప్రతి వీధిలో గంజాయి, బెల్టు షాపులు అందుబాటులోకి రావడంతోనే చిన్నపిల్లలు, యువత దారితప్పుతున్నారని విమర్శించారు. పాఠశాలల్లో చదువుకునే ఆడపిల్లలకు కూడా రక్షణ కల్పించలేక పోతున్న (ప్రభుత్వం ఈ దారుణానికి తలదించుకోవాలని మండిపడ్డారు.

**రూ.50 లక్షల సాయం చేయాలి..**

**కూటమి వైఫల్యాలపై జగన్ నిప్పులు**

బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి (ప్రభుత్వం తక్షణమే రూ.50 లక్షల ఆర్థిక సాయం అందించాలని, వైద్య ఖర్చులన్నింటినీ (ప్రభుత్వమే భరించాలని జగన్ డిమాండ్ చేశారు. ఒకవేళ (ప్రస్తుత (ప్రభుత్వం పట్టించుకోకపోతే తమ పార్టీయే బాధితురాలి వైద్యానికి తోడ్పడుతుందని, భవిష్యత్తులో తమ (ప్రభుత్వం రాగానే ఆ కుటుంబానికి రూ.50 లక్షలు అందిస్తుందని స్పష్టం చేశారు.

బాధిత కుటుంబం వైఎస్సార్ రసీపీతో ముడిపడి ఉన్నందున, రాష్ట్రంలో నడుస్తున్న 'రెడ్ బుక్' కక్షసాధింపు రాజ్యాం గం వల్లే శాంతిభద్రతలు క్షీణించాయని, రాప్తాడులోనే గత 15-16 నెలల కాలంలో ఇది తొమ్మిదో ఘటన అని ఆరోపించారు. వైద్యుల (శమతో బాలిక కోలుకుంటోందనే వార్త కొంత ఊరటనిస్తోందని చెప్పారు

## అర్ణబ్ తుఫాన్ దెబ్బ..

# ఏపీకి రూ.4,600 కోట్ల నష్టం.!



**అమరావతి(కలం సైనికుడు), నవంబర్2:** అర్ణబ్ తుఫాన్‌తో ఆంధ్రప్రదేశ్‌కు రూ.4,600 కోట్ల మేర తీవ్ర ఆస్తి, పంట నష్టం వాటిల్లిందని రాష్ట్ర (ప్రభుత్వం (ప్రాథమికంగా అంచనా వేసింది. ఈ నష్టంపై క్షేత్రస్థాయి పరిశీలన ముగించిన కేంద్ర కరువు, తుఫాన్ అధ్యయన బృందం సోమవారం అమరావతి సచివాలయాలలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కేంద్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో మిగతా 2లో ▸▸